# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 126 | వరంగల్ | మంగళవారం, 27 జనవరి 2026 | పేజీలు : 02




జిల్లా కలెక్టర్ చే పురస్కారం అందుకున్న పాలకుర్తి సుధా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్



# పాలకుర్తిని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తా

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మార్కెట్ చైర్పర్సన్ మంజుల, కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరావు, గడ్డం యాక సోమయ్య, ఎండి మదర్, ఆదినారాయణ,పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నిర్వహించిన 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంత మంది కావాలని రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కించపరిచే విధంగా, అంబేద్కర్ గారిని అవమానించే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. భారతదేశంలో అంతరాలు, వ్యత్యాసాలు ఇంకా ఉన్నాయని ఇందుకు కారణం పాలకులు రాజ్యాంగాన్ని అమలు చేయకపోవడమేనని పేర్కొన్నారు. గతంలో పాలకులు నీతి నిజాయితీ గా పని చేసే వారని కానీ రాను రాను అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని వాటిని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దేశానికి అవినీతి రహిత పాలన అవసరం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు గుర్తింపు










పాలకుర్తి వాణి

2

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 27 జనవరి 2026

















# అంగన్వాడి పిల్లలకు ఉచిత దుస్తుల పంపిణీ



**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** తరిగొప్పుల మండలంలోని అంకుషాపుర్ పర్రె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ బైకని రామ బాలరాజు ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగపురి కిషన్ గౌడ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్ బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్



**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గోరంతల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెయిన్బో యూత్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి యువతకు మార్గదర్శకంగా నిలుస్తామని అన్నారు. సామాజిక సేవలు, అవగాహన కార్యక్రమాలు, యువత సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యంగా చేపడతామని తెలిపారు. సంఘం సభ్యులందరి సహకారంతో సంస్థ పేరు ప్రతిష్టలను పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. భవిష్యత్తులో రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** 77వ గణతంత్ర వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్, మండల పరిషత్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మొగుళ్ల మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ భోజనపల్లి లావణ్య, ఎంపీఓ కృష్ణకుమారి, సర్పంచులు అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి, భూక్య రవి, అల్పతి నాయక్,కావటి సుధాకర్, సుంకు అంజయ్య, మంచినీళ్ల రాజు, దండెం శ్రీనివాస్, కుర్రె మల్లయ్య, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో..**

పాలకుర్తి వాణి, నర్మెట : నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగ విలువలు, దేశభక్తి మరియు క్రమశిక్షణ ప్రాధాన్యతను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ఉపసర్పంచ్ మూల కిరణ్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ దూసరి కీర్తన, వార్డ్ మెంబర్లు కొర్ర పాపన్న, కొర్ర కృష్ణ, ఉపాధ్యాయులు విద్యావతి, ఆరోగ్యమ్మ, అంగన్వాడి టీచర్స్ మమత, సంధ్య, మహిళా పొదుపు సంఘం సీఏ పిన్నింటి కవిత, ఆశా వర్కర్లు కవిత, బైరగోని కవిత, ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341